స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

స్మైల్
సూపర్ స్పెషాలిటీ
దంతవైద్యశాల
• ఈ కార్డు ద్వారా జీవితాంతం కుటుంబసభ్యుల (నలుగురు) ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చులో 30% రాయితీ.
• ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు రిటైర్డ్ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సదుపాయం.
SMILE
30% రాయితీ
రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. ఫోన్ : 0861-2330949, 2344693

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 21 8-5-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

కేర్
సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయింబర్స్‌మెంట్) సదుపాయం కలదు.
డా॥ అలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

## అంచనాలతో పిచ్చెక్కుతున్నది!

పోలింగ్ ముగిసి రోజులు దాటి వారాలు కూడా గడిచి పోతున్నాయి. కానీ కౌంటింగ్ తేదీ మాత్రం ఇంకా చాలాదూరంలో వుంది. అభ్యర్థులు, రాజకీయపార్టీలు, నాయకులు, కార్యకర్తలు, చివరకు సాధారణ ప్రజలు కూడా లెక్కలు వేసి, కూడికలు తీసివేతలు చేసి చేసి, అంచనాలు విని వినీ విసుగెత్తి పోతున్నారు. పోలింగ్‌కు కౌంటింగ్‌కు నెల రోజుల వ్యవధి పెట్టడం అభ్యర్థులకు ప్రత్యక్ష నరకం చూపించడం తప్ప వేరే కాదు. పత్రికా విలేకరులు, రాజకీయ పరిశీలకులు, సర్వేలు చేసేవారు, పోలీస్ అధికారులు, ఇంటెలిజెన్స్ సిబ్బంది ఇట్లా ఎవరికి తోచిన అంచనాలు వారు చెప్తన్నారు. ఎవరికి నచ్చిన లెక్కలు వారు విన్పిస్తున్నారు. అన్నీ కాకిలెక్కలే. అన్నీ కల్పిత కథలే. అసలు నిజం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో భద్రంగా వుంది. ముక్కోణపు పోటీ కావడంతో ఓటర్ల తీర్పు అంచనాలకు అందడం లేదు. నియోజకవర్గానికి నియోజకవర్గానికి పరిస్థితి మారిపోతున్నది. ఇక్కడి అంచనాలు అక్కడ పని చేసినట్లు కన్పించడం లేదు. రాష్ట్రస్థాయిలో మూడు పార్టీలు, ముగ్గురు నేతలూ ధీమాగా వున్నారు. గెలుపు తమదే అన్న ఆత్మవిశ్వాసంతో కన్పిస్తున్నారు. ఓటమి అంగీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

కాంగ్రెస్ పార్టీకి కనీసం 162 స్థానాలు వస్తాయని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నమ్మకం. ఎన్నో కూడికలు, తీసివేతలు పోలింగ్ తర్వాత వివిధ వర్గాల నుంచి సేకరించిన సమాచారం విశ్లేషించిన తర్వాత ఆయన చెప్తున్న సంఖ్య ఇది. హంగ్ అసెంబ్లీ అనే మాట వింటేనే చిరాకు పడుతున్నాడు. ఎందుకీ హంగ్ పంచాయతీ, మనకు ఖచ్చితంగా మెజార్టీ వస్తుంది. వేరే వేరే ఆలోచనలు చేయవద్దని తన వారందరికీ గట్టిగా చెప్తున్నాడు. ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంచనాలు 175పై మాట. తండ్రితో సంబంధం లేకుండా ఆయన తన స్వంత వర్గాల ద్వారా పలురకాల సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్ నిర్వహించాడు. సాక్షి విలేకరుల నుంచి నియోజకవర్గాల వారీగా లెక్కలు తెప్పించాడు. ఏ ప్రకారం చూసినా తమకు 175 సీట్లు తగ్గవన్నది జగన్ నమ్మకం.

**కౌంటింగ్ ముగిసే వరకే ఈ అయోమయం**

చంద్రబాబు నాయుడు ఆశ – తన పార్టీకి 130కి తక్కువ కాకుండా, మహాకూటమి మొత్తాన్ని కల్పితే 170 పైన సీట్లు వస్తాయని, కోస్తా జిల్లాలలో, అనంతపురం వంటి రాయలసీమ జిల్లాలలో తెలుగుదేశం ప్రభంజనం వీచిందన్నది ఆయన అంచనా. కొన్ని జిల్లాలలో కాంగ్రెస్‌కు ఒకటి రెండు సీట్లు కూడా దక్కవని, ప్రజారాజ్యానికి తమకే పోటీ నడిచిందని ఆయన భావిస్తున్నారు. టిఆర్ఎస్‌కు 25 స్థానాలు, కమ్యూనిస్టులకు 20 స్థానాలు ఖచ్చితంగా వస్తాయని లెక్క చెప్తున్నాడు.

అయితే కమ్యూనిస్టులు మాత్రం ఇంత ఆశకు పోవడం లేదు. సిపిఎం వర్గాల అంచనా – తమకు నాలుగు లేదా ఐదుకు మించి రావని, సిపిఐ అయితే తమ బలం రెండు లేదా మూడుకు పరిమితమౌతుందని భావిస్తున్నది.

ప్రజారాజ్యం అధినేత చిరంజీవి తన పార్టీకి 125 నుంచి 150 లోపు స్థానాలు వస్తాయని లెక్క కడుతున్నారు. ఆయన నమ్మకం కూడా కోస్తా, రాయలసీమల మీదనే కావడం గమనార్హం.

ఈనాడు రామోజీరావు – తెలుగుదేశానికి భారీ మెజార్టీ తథ్యమని చెప్తున్నారు. ఈనాడు విలేకరులు ద్వారా ప్రతి నియోజకవర్గంలో సవివరమైన సర్వేలు చేయించారాయన. ఎన్నికల తర్వాత తన ఆనవాయితీ ప్రకారం తమ సిబ్బంది మొత్తానికి ఇచ్చిన విందులో తన అంచనాలను బయట పెట్టాడు. ఒకవేళ తెలుగుదేశానికి కొద్దిగా సీట్లు తగ్గినా, ప్రజారాజ్యాన్ని కలుపుకొని చంద్రబాబే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాడు తప్ప కాంగ్రెస్‌కు అవకాశం లేదని తేల్చి చెప్తున్నాడు రామోజీరావు.

మొత్తానికి ఎవరి నమ్మకాలలో వారు, ఎవరి ఆశలలో వారు మునిగి తేలు తున్నారు. 16 తేది కౌంటింగ్ ముగిసే వరకు ఈ అయోమయం తప్పదు. ఈ మధ్యలో అధికారుల పరిస్థితి మాత్రం మహా సంకటంగా వుంది. వైఎస్ ప్రభుత్వం కొనసాగుతుందా లేక చంద్రబాబు వస్తాడా అన్న లెక్క తేలక తలలు పట్టుకొంటున్నారు. ఎవరు అధికారంలోకి వస్తే వారికి సేవ చేసుకోవడంలో నిపుణులైన అధికారులు కొందరున్నారు. పోలింగ్ ముగియగానే అధికారం ఎవరిదో అంచనా వేసి, ముందుగానే కాబోయే ముఖ్యమంత్రి దర్శనం చేసుకొని, మంచిమార్కులు కొట్టడం

తరువాయి 14వ పేజీలో

### ఇద్దరిలోనే హంగ్ ఆశ

శాసనసభలో ఏ పార్టీకి మెజార్టీ రాకుండా హంగ్ ఏర్పడాలని కోరుకొనే వారు ప్రధానంగా ఇద్దరే కన్పిస్తున్నారు. వారిలో మొదటి వారు చిరంజీవి, రెండవవాడు టిఆర్ఎస్ అధినేత కెసిఆర్. ఎవరెన్ని చెప్పినా ప్రజారాజ్యానికి పూర్తి మెజార్టీ రాదని చిరంజీవికి బాగా తెలుసు. ఆ స్థాయిలో గెలవడానికి తగిన రీతిలో తాము అభ్యర్థులను ఎంపిక చేయలేకపోయామని ఆయనకు తెలుసు. అందువల్ల కాంగ్రెస్, టిడిపిలు రెండింటికీ మెజార్టీలేని స్థితి ఏర్పడితే వారిద్దరూ తనను ముఖ్యమంత్రిని చేయడం తప్ప వేరే గత్యంతరం లేదన్నది ఆయన ఆశ. టిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు కూడా హంగ్ మీద కోరిక వుంది. అదే జరిగితే తాను చక్రం తిప్పవచ్చునని, తన పలుకుబడి బాగా పెంచుకోవచ్చునని ఆయన కలలుకంటున్నాడు.

## పార్టీ మార్పిడి కుదరదు!

రాష్ట్రంలో ఈసారి హంగ్ అసెంబ్లీ ఏర్పడితే చిరంజీవి ప్రజారాజ్యం నుంచి గెలిచే ఎమ్మెల్యేలను టోకున కొనుగోలు చేయడానికి కాంగ్రెస్, టిడిపిలు ప్రయత్నం చేస్తాయన్న ప్రచారం ఒకటి జనంలో నానుతున్నది. రాజకీయవాదులు కూడా ప్రజారాజ్యం గురించి చాలా తేలికగా మాట్లాడుతున్నారు. కొన్ని దినపత్రికలు కూడా ఈ తరహా వార్తలు ప్రచురిస్తున్నాయి. చిరంజీవికి పార్టీ మీద పెద్దగా పట్టు వుండదని, అల్లు అరవింద్‌కు డబ్బిచ్చి టిక్కెట్లు తెచ్చుకొన్న వారే అధికం కాబట్టి గెలిచిన వారికి పార్టీ మీద మమకారం వుండదని వ్యాఖ్యానిస్తున్నారు. చిరంజీవికి మహా అయితే 50 నుంచి 60 మంది ఎమ్మెల్యేలు మాత్రమే గెలుస్తారని, వారిలో మూడవ వంతు మంది ఒక జట్టుగా పార్టీ మారి వస్తే ఫిరాయింపుల చట్టం వర్తించదని, 20 మంది ఎమ్మెల్యేలను కొనడం వైఎస్‌కు పెద్ద కష్టం కాకపోవచ్చునని వాదిస్తున్నారు. అయితే ఇవన్నీ ఫిరాయింపుల నిరోధక చట్టం మీద సరైన అవగాహన లేకుండా చేసే వూహాగానాలు మాత్రమే.

ఈ చట్టానికి 2003లో అప్పటి ప్రధాని వాజ్‌పాయి ప్రవేశపెట్టిన సవరణ ప్రకారం, రాజకీయవాదులు మాట్లాడేతీరులో చిరంజీవి ఎమ్మెల్యేలు తమ ఇష్టం వచ్చినట్లు పార్టీలు మారే అవకాశం లేదు. 1985లో రాజీవ్‌గాంధీ తొలిసారిగా ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రవేశ పెట్టినప్పుడు మూడవ వంతుకు తక్కువ కాకుండా ఎమ్మెల్యేలు లేదా ఎమ్పీలు పార్టీ మారే అవకాశం వున్న మాట వాస్తవం. ఆ లోపాన్ని సవరించాలని, ఒకసారి ఒక పార్టీ పేరుతో గెలిచిన శాసనసభ్యులు తమ పదవీ కాలంలో మరొకపార్టీకి మారే అవకాశం లేకుండా చేయాలని మేధావి వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి వచ్చింది. 2003లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఏకంగా 45మంది బిఎస్‌పి సభ్యులను తన వైపుకు తిప్పుకొన్న ఘటన ఈ అవసరాన్ని మరింత గట్టిగా గుర్తు చేసింది. దీనిపై ఎన్నికల కమిషన్, లా కమిషన్ వంటి సంస్థలు లోతుగా అధ్యయనం చేసి నివేదికలు, సిఫార్సులు అందజేశాయి. 2003లో ప్రధానిగా వున్న వాజ్‌పాయి వాటిని ఆమోదించి, ఫిరాయింపుల చట్టంలో పార్టీ నుంచి మూడవ వంతు మంది సభ్యులు చీలి, చట్టాన్ని తప్పించుకొనే వెసలుబాటు కల్పిస్తున్న రాజ్యాంగంలోని పదవ షెడ్యూలుకు సంబంధించిన మూడవ పేరాను తొలగిస్తూ 91వ

**ప్రజారాజ్యం పార్టీ ఎమ్మెల్యేలను కొనడం సాధ్యం కాదు.**

తరువాయి 14వ పేజీలో

## పులివెందుల ఓటర్లకు డబ్బు

పులివెందుల నియోజకవర్గంలో ఎన్నిక ఎట్లా వుంటుందో అందరికీ తెలుసు. 1978 నుంచి ఈనాటి వరకు అక్కడ వైఎస్‌కు ఎదురులేదు. ఆయన పేరుతో చీపురుపుల్లను నిలబెట్టినా ఓట్లు వేస్తారు జనం. ప్రతిపక్షం అభ్యర్థులు ప్రచారానికి కూడా గ్రామాలకు వెళ్లరు. నామకార్థంగా నామినేషన్ వేసి వూరకుండి పోతారు. అక్కడ వైఎస్ గెలుపు మీద చంద్రబాబు కూడా సందేహపడడు. కానీ అటువంటి నియోజకవర్గంలో ఈసారి వైఎస్ అనుచరులు ఓటుకు మూడు వందల రూపాయల లెక్కన డబ్బు పంచి పెట్టారు. అందరు ఓటర్లకు డబ్బు చేర్చారు. వైఎస్ గెలుపు మీద అనుమానం కలిగి ఈ పంపకం జరగలేదు. ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులను డబ్బు పంచమని మనమే చెప్తున్నాము, అందుకు డబ్బు కూడా మనమే పంపుతున్నాము. పులివెందులలోని పేద ప్రజలు మాత్రం ఈ వార్తలు వినడం తప్ప తమకు డబ్బు దక్కే అవకాశం లేదని బాధ పడుతున్నారని నాకు తెలిసింది. గెలుస్తామని మనం, ఓడిపోతామని తెలుగుదేశం కూడా డబ్బు పంచకపోవడంతో వారికా కొరత కన్పిస్తున్నది. రాష్ట్రమంతా ఓటర్లు డబ్బు లాభం పొందుతున్నప్పుడు మనవారు మాత్రం ఎందుకు నష్టపోవాలి, అందువల్ల ఈసారి అన్ని గ్రామాలలో అందరు ఓటర్లకు డబ్బు పంచండి అని ఆదేశించాడట ముఖ్యమంత్రి. ఆ ప్రకారం నియోజక వర్గం మొత్తం మీద ఓటుకు మూడు వందల రూపాయలు పంచి పెట్టారు.

విచిత్రంగా ఈసారి కుప్పంలో చంద్రబాబు నాయుడు కూడా ఓటుకు రెండు వందల లెక్కన పంచి పెట్టాడని తెలుస్తున్నది. తిరుపతిలో చిరంజీవి అనుచరులు కూడా కొన్ని ప్రాంతాలలో డబ్బు పంపకం చేశారు. మూడు అగ్ర పార్టీల అగ్ర నేతలు ఓటుకు నోటు ఇచ్చి గెలవాలని చూడడం నిజంగా విచారకరం. వారే కారణం చెప్పినా, పార్టీ అగ్రనేతలకే తమ గెలుపు మీద నమ్మకం నశించిందా అన్న సందేహం కల్గుతున్నది దీనివల్ల.

# మస్తాన్‌రావుకు ఆస్తులు ఎక్కువ... మునెమ్మకు మరీ తక్కువ!

| అభ్యర్థి | ఇళ్లు / స్థలాలు భవనాలు | నగలు | పొలాలు | నగదు | కార్లు | షేర్లు / డిపాజిట్లు బాండ్లు / పాలసీలు | అప్పులు |
|---|---|---|---|---|---|---|---|
| కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి | అల్లూరులో<br>300 అంకణాల ఇల్లు<br>(విష్ణుపేరిట) విలువ<br>25 లక్షలు. | 80గ్రాముల బంగారం<br>విలువ లక్షా 20వేలు<br>భార్యపేరుతో<br>800గ్రాముల బంగారం<br>విలువ 12 లక్షలు<br>(భార్య పేరుతో)<br>800 గ్రాములు<br>12 లక్షలు<br>(కుమార్తె పేరుతో)<br>40 గ్రాములు<br>(60వేలు)<br>(కొడుకు పేరుతో) | అల్లూరులో 6.55<br>ఎకరాలు 19.65 లక్షలు<br>(స్వంతంగా)<br>ఇస్కపల్లిలో 4.65<br>ఎకరాలు (6 లక్షల<br>98వేలు) భార్యపేరుతో<br>ఇస్కపల్లి<br>4.88 ఎకరాలు<br>(7.32 లక్షలు<br>కుమార్తె పేరుతో)<br>ఇస్కపల్లిలో<br>(7.35 లక్షలు<br>(కొడుకు పేరుతో) | లక్షరూపాయలు<br>(స్వంతంగా)<br>50వేలు (భార్యపేరుతో)<br>70వేలు (కుమార్తెపేరుతో)<br>45వేలు (కుమారుడుపేరుతో) | ఎలన్‌ట్రా -1<br>శాంత్రో - 1 | | జొగోలు ఆంధ్రాబ్యాంకులో<br>3,25,000<br><br>క్రాప్‌లోను (డిస్క్ సొసైటీ)<br>అల్లూరులో 25వేలు<br>ప్రైవేట్ వ్యక్తులకు అప్పు<br>25 లక్షలు వుంది. |
| బీద మస్తాన్‌రావు | 19,23,964 రుపాయలు<br>విలువ చేసే స్థలం<br>(బిఎంఆర్ పేరిట)<br>18,27,769 రూపాయలు<br>విలువ చేసే స్థలం<br>98,12,837 విలువ చేసే<br>స్థలం (కొడుకు పేరిట)<br>91,26,850 విలువ చేసే<br>స్థలం (కుమార్తె పేరిట)<br>ఉమ్మడిగా 47,55,844<br>రూపాయల స్థలం<br>భవనాలు<br>29,41,543<br>రూపాయలు విలువ చేసే<br>భవనాలు<br>80,75,819 రూపాయలు<br>విలువ చేసే ఇల్లు<br>ఉమ్మడిగా భవనాల విలువ<br>40,88,385 రూపాయలు | 441.72 గ్రాములు<br>బంగారం<br>వజ్రాలు: 16.06<br>కలిపి : 11,73,650<br>(మస్తాన్‌రావుపేరిట)<br><br>భార్య పేరిట<br>వజ్రాలు, బంగారం<br>కలిపి<br>16,56,996<br>రూపాయలు<br><br>కుమార్తె పేరిట<br>బంగారు 85,4000 | 3కోట్ల 49లక్షల<br>59వేల 211 రూపాయలు<br>విలువ చేసే భూమి<br>(బిఎంఆర్‌పేరిట)<br>5కోట్ల 99 లక్షల 17వేల<br>476 రూపాయల విలువ<br>చేసే భూమి (భార్యపేరిట)<br>37లక్షల 5వేల<br>రూపాయలు విలువ గల<br>భూమి కొడుకు పేరుతో<br>వుంది<br>ఉమ్మడిగా 19లక్షల<br>54,500 భూమి వుంది | 5,30,153 రూపాయలు<br>(స్వంతంగా)<br>2,35,125<br>(భార్యపేరుతో)<br>95,510<br>(కొడుకు పేరుతో)<br>1,12,345<br>(కుమార్తె పేరుతో)<br>2,81,436<br>(ఉమ్మడిగా) | హోండాసిటీ<br>సిఆర్‌వి - విలువ<br>14లక్షల 19వేల591<br>రూపాయలు. | 10,16,591 మస్తాన్‌రావు<br>పేరిట డిపాజిట్<br>57,261 భార్యపేరిట<br>డిపాజిట్<br>19,457 (కొడుకు పేరిట)<br>1,12,512 (కుమార్తెపేరిట)<br>ఉమ్మడిగా 7,260<br>షేర్లు<br>4కోట్ల 65లక్షల 33వేల<br>680 రూపాయలు<br>(మస్తానయ్యపేరిట)<br>బాండ్లు<br>16,78,832<br>భార్యపేరిట షేర్లు<br>59,38,856<br>బాండ్లు<br>4,22,904<br>కొడుకు పేరుతో షేర్లు 5,82,500<br>బాండ్లు 25,93,436 కుమార్తె పేరిట షేర్లు<br>5,20,00 బాండ్లు 1,46,486 ఉమ్మడిగా<br>33లక్షల 750 రూపాయలు<br>ఇతర వ్యాపారాలు 79,99,274 రూపాయలు<br>(బిఎంఆర్ పేరిట) 88,93,794 లక్షలు<br>ఉమ్మడిగా వున్న మొత్తం రెండు కోట్లా 86 లక్షల<br>53వేల 18 రూపాయలు. | హెచ్‌డిఎఫ్‌సి చెన్నైలో<br>86లక్షల 76వేల<br>612 రూపాయలు<br>ఎస్‌బిఐ చెన్నైలో<br>78లక్షల 65వేల 620<br>రూపాయలు<br>బ్యాంక్ ఆఫ్ ఇండియా<br>చెన్నై 6లక్షల 98వేల 991<br>బ్యాంక్ ఆఫ్ బరోడా చెన్నై<br>7కోట్ల 49 లక్షల 48వేల<br>604 రూపాయలు<br>బ్యాంక్ బరోడా చెన్నై<br>40,85,923<br>ఇతరులకు అప్పుగా వుంది<br>7,93,23,423<br>రూపాయలు. |
| రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి | ముసునూరులో 120<br>అంకణాలు (58వేలు)<br>60 అంకణాలు 29 వేలు<br>బెంగుళూరులో 2,800<br>చదరపు అడుగులు<br>4,40,000<br>2000 చదరపు అడుగులు 10,99,000<br>భార్యపేరుతో ముసునూరులో 120 అంకణాలు<br>58వేలు 60అంకణాలు 29 వేలు<br>భవనాలు : (ప్రతాప్‌కుమార్ రెడ్డి)<br>బెంగుళూరులో 12 వందల అడుగుల భవనం<br>61లక్షల36వేలు, 5వేల 39 అంకణాల<br>2,52,000 కావలి 38 అంకణాలు 2,43,5000 కావలి 40 అంకణాలు<br>2,56,00 భార్యపేరుతో బెంగుళూరులో 6లక్షల విలువ చేసే బిల్డింగ్<br>44 లక్షల 50 వేల విలువ చేసే 35 లక్షల 40వేలు విలువ చేసే బిల్డింగులు<br>కావలిలో 58లక్షల చేసే బిల్డింగ్ వుంది. బెంగుళూరులో 12 లక్షల, 7 లక్షలు<br>11లక్షలు ఇళ్లున్నాయి. భార్యపేరుతో బెంగుళూరులో 44లక్షల విలువ చేసే ఇల్లు వుంది. | 30 గ్రాముల బంగారం<br>(50వేలు)<br>700 గ్రాములు<br>10 లక్షలు భార్యపేరుతో | అయ్యపురెడ్డిపాళెంలో<br>21 ఎకరాలు<br>21,17,400<br>రూపాయలు<br>కడనూతలలో ఎకరా<br>30సెంట్లు లక్షా 94వేలు<br>కడనూతలలో ఎకరా 16 సెంట్లు 2,18,500<br>కడనూతల ఎకరా 14 సెంట్లు 2,65,500, 4ఎకరాల 25 సెంట్లు<br>10,65,000 ముసునూరులో 46 సెంట్లు లక్షా 50 రూపాయలు గౌరవరంలో 83 సెంట్లు<br>3లక్షల 32 వేలు, కడనూతలలో 4 ఎకరాల 9లక్షల 58 వేలు. బిట్రగుంటలో ఎకరా<br>లక్ష 35 వేలు భార్య పేరుతో అయ్యపురెడ్డి పాళెంలో 23 ఎకరాల 30 సెంట్లు 2 లక్షల 33 వేలు<br>కడనూతలలో 7.25 సెంట్లు 50 లక్షల (విలువ) గౌరవరం 10.20 సెంట్లు 2 లక్షల 4 వేలు<br>19 ఎకరాల 30 సెంట్లు 3 లక్షల 87 వేలు చేసే పొలాలున్నాయి. | 4,22,259<br>(స్వంతంగా)<br>45,000<br>(భార్య పేరుతో) | ఇన్నోవా -1<br>స్కోడా -1<br>స్కార్పియో -1 | | |
| **కోవూరు నియోజకవర్గం** | | | | | | | |
| పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి | ఘట్ కేసర్ దగ్గర<br>28,32,000<br>హైదరాబాద్ నాదారంలో<br>10లక్షలు<br>ఘట్ కేసర్ దగ్గర 8లక్షల<br>విలువ చేసే ఇంటి స్థలాలు<br>శ్రీనయ్యకు వున్నాయి. | 300 గ్రాములు<br>4,50,00. స్వయంగా<br>400 గ్రాములు<br>6లక్షలు భార్య<br>పేరున్నాయి.<br>100 గ్రాములు<br>1,50,000 కొడుకు | శీనయ్యకు ఘట్ కేసర్<br>దగ్గర 4,61,000 విలువ<br>చేసే భూమి<br>కొమ్మలపూడి వద్ద<br>3,19,000 విలువ చేసే<br>భూమి వుంది.<br>భార్య పేరిట | 12,60,000<br>(స్వంతంగా)<br>5,35,000<br>(భార్యపేరుతో)<br>36,000<br>(కుమారుడిపేరుతోవుంది) | స్కార్పియో -1<br>క్వాలిస్ - 1 | లక్ష్మీవిలాస్‌బ్యాంక్<br>పోలంరెడ్డి పేరిట<br>13,420 రూపాయలు<br>ఎస్‌బిహెచ్<br>1,36,303<br>యూనియన్ బ్యాంక్ ఆఫ్<br>ఇండియా 36,199 | |

తరువాత 15వ పేజీలో

# తగ్గిన నిమ్మ ధరలు

గిట్టుబాటు ధర లేకపోవడంతో జిల్లాలో నిమ్మ రైతులు దిగాలుపడుతున్నారు. ముఖ్యంగా వెంకటగిరి ప్రాంతంలో నిమ్మ పంట అధికంగా సాగవుతుంటుంది. సాధారణంగా ఎండాకాలంలో డిమాండ్ వుండే నిమ్మకాయలకు వాటి ధర అంతే స్థాయిలో వుండాల్సి వుంది. కానీ నిమ్మ ధరలు తగ్గి రైతులు

### రైతుల విల విల

నష్టాలపాలవుతున్నారు. గూడూరు మార్కెట్‌లో బస్తా రెండువేల రూపాయలు వున్న నిమ్మ 1600 రూపాయలకు పడిపోయింది. జిల్లాలో 70వేల ఎకరాలలో నిమ్మతోటలు సాగులో వున్నాయి. ఢిల్లీ తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతున్న నిమ్మ రవాణా వివిధ కారణాల వలన నిలచిపోవడంతో ధర తగ్గినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాలలో నిమ్మకు గిట్టుబాటు ధర లేక రైతులు చెట్లు నరికి వంట చెరుకుకు తరలిస్తున్నారు. ఈ

తరువ 14వ పేజీలో



నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో వేసవి క్రీడల శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రామ్‌గోపాల్. ప్రక్కన జాయింట్ కలెక్టర్ విజయకుమార్, ఎస్పీ మల్లారెడ్డి.

# తెల్లరాయి అక్రమ రవాణా

ఉదయగిరి ప్రాంతంలో విలువైన తెల్లరాయి అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నది. రాత్రి పగలు అనే తేడా లేకుండా త్రవ్వకాలు సాగించి సేకరించిన రాయిని అధికారుల కళ్లు గప్పి తమిళనాడు రాష్ట్రానికి తరలిస్తున్నారు. తెల్లబంగారంగా పిలువబడే ఈ రాయి తరలించడం వలన పెద్దమొత్తంలో

### పట్టిపట్టనట్లున్న మైనింగ్ శాఖ

ఆదాయం లభిస్తుండడంతో పలువురి కన్ను దీనిపై పడింది. అటవీ, వ్యవసాయభూములన్న తేడా లేకుండా త్రవ్వి రాయిని వెలికితీసి అడ్డు అదుపు లేకుండా రవాణా సాగిస్తున్నారు. జెట్టివారిపల్లి, పుల్లాయపల్లి, బడబాటం, మసాయిపేట తదితర ప్రాంతాలలో రాత్రి సమయాలలో అధిక సంఖ్యలో తెల్లరాయి లోడ్‌తో లారీలు సరిహద్దులు దాటి వెళ్తున్నా ఎవ్వరూ దానిపై దృష్టి సారించి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. ఖనిజ సంపద అక్రమంగా త్రవ్వి ఆదా

తరువ 14వ పేజీలో

# పునాదులకే పరిమితమైన కలువాయి బిసిహాస్టల్!

కలువాయిలో బిసి విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమశాఖ నిర్మిస్తున్న హాస్టల్ భవనం నాలుగు నెలలుగా ఒక్క అడుగూ ముందుకు పడక పునాదులకే పరిమితమైంది. ఈ ప్రాంతంలోని వెనుకబడిన తరగతుల పిల్లలకోసం 1992లో బిసి హాస్టల్‌ను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి అద్దె భవనంలో అరకొర వసతుల నడుమ విద్యార్థులు హాస్టల్‌లో వుంటూ చదువుకొంటున్నారు. మరుగుదొడ్లకు, మంచినీటికి విద్యార్థులు పలు కష్టాలుపడాల్సి వచ్చేది. ఈ పరిస్థితులలో పిల్లలకు కనీససౌకర్యాలు కల్పించేందుకు, సొంత భవనాన్ని నిర్మించా

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే కారణం

లన్న ఆలోచనకు వచ్చిన సాంఘిక సంక్షేమశాఖ 25 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఈ నిర్మాణ బాధ్యతలు చేపట్టిన కాంట్రాక్టర్ పునాదులు వేసి ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో నాలుగు నెలలుగా అతీగతీ లేక నిర్మాణపనులు నిలిచిపోయి వున్నాయి. మంచినీటి కోసం బోర్‌ను ఏర్పాటు చేసి వున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. సొంత భవనంలోకి మారడం వల్ల తమ కష్టాలు తీరుతాయని, కనీస సౌకర్యాలు కల్గుతాయని ఆశించిన విద్యార్థులకు నిరాశే మిగిలింది. సంబంధిత శాఖ, అధికారులు భవన నిర్మాణ విషయంలో తగిన శ్రద్ధ చూపకపోవడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు వాపోతున్నారు.



జెడ్పీ కార్యాలయంలో త్రాగునీటి ఫిర్యాదుల విభాగాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి.



మాజీ రాష్ట్రపతి స్వర్గీయ జకీర్ హుస్సేన్ వర్ధంతి సందర్భంగా నెల్లూరు వెంకటేశ్వరపురంలోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మైనార్టీ నేతలు.

# జీతాలులేని గూడూరు పారిశుధ్య సిబ్బంది!

గూడూరు మునిసిపాలిటీలో పని చేసే పారిశుధ్య సిబ్బంది గత నాలుగు నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్నారు. వచ్చే అరకొర జీతంతో కుటుంబాలను పోషించుకొంటున్న వీరికి జీతాలు బకాయి పడడంతో కుటుంబ పోషణ కష్టంగా మారి అప్పులతో కాలం వెలిబుచ్చాల్సిన పరిస్థితి తలెత్తింది. పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన సిబ్బంది గూడూరులో ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడే నాడు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా సంఘనాయకులు రమణయ్య, చంద్రయ్యలు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా జీతాలు అందని

### మేడే నాడు నిరసన ప్రదర్శన చేశారు

కారణంగా పారిశుధ్య సిబ్బంది పలు బాధలు పడుతున్నారని, తిండి తినేందుకు, కుటుంబాలను పోషించేందుకు అప్పులు చేయాల్సి వస్తుందని వాపోయారు. తమకు ఇవ్వాల్సిన సబ్బులు, దుస్తులు, కొబ్బరి నూనె సైతం ఇవ్వలేదని ఆరోపించారు. తక్షణం అధికారులు స్పందించి జీతాలను అందజేయాలని డిమాండ్ చేశారు.




నెల్లూరు ఐఎంఏ హాలులో కవయిత్రి పాతూరి అన్నపూర్ణ రచించిన నిశ్శబ్దాన్ని వెతక్కు కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న ప్రముఖకవి డాక్టర్ ఎండ్లూరి సుధాకర్. ప్రక్కన డాక్టర్లు చిల్లర భవానీదేవి, జీరం సుందరరావు, జయప్రద, శ్రీనివాసతేజ.

# నాయుడుపేటలో ప్రభుత్వ భూమి కబ్జా!

నాయుడుపేట పట్టణానికి అతి సమీపంలో జాతీయ రహదారికి దగ్గరలో విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఏకంగా ప్లాట్లు వేసి అమ్మకాలు సాగిస్తున్నారు అక్రమణదారులు. రెవిన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో గల ఈ స్థలం విలువ యాభైలక్షల పైమాటే. సర్వే నెంబర్ 104,105లో 0.78 సెంట్ల ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి ఇళ్ల ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నా అడిగే అధికారే లేకుండా పోవడంతో కబ్జాదారులు ఆడిందే ఆటగా మారింది. నిత్యం ఈ మార్గం గుండా ఉన్నతాధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రయాణిస్తున్నా ఒక్కరూ ఈ ఆక్రమణను, అడ్డగోలుగా

### అధికారుల సహకారంపైనా అనుమానాలు

జరుగుతున్న అమ్మకాలను అడగకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అధికారుల అండదండలతోనే ఈ కబ్జా పర్వం జరుగుతున్నదని, అక్రమణదారుల నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు అందడం వల్లనే వారు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.



మేడేను పురస్కరించుకొని నెల్లూరులో సుందరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న జక్కా వెంకయ్య.



నెల్లూరు డికెడబ్ల్యు కాలేజీలో ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూములు పరిశీలిస్తున్న కలెక్టర్ రామ్‌గోపాల్, ఎస్పీ మల్లారెడ్డి.

# దురాక్రమణలో కావలి చెరువులు

## కుంభకర్ణ నిద్రలో రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలు

కావలి డివిజన్‌లో రైతాంగానికి నీరు అందించే పలు చెరువులు అక్రమణ చెరలోపడి కుంచించుకపోతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బడాబాబుల కన్ను పడడంతో చెరువుల రూపురేఖలే మారిపోయాయి. వందల ఎకరాల విస్తీర్ణం గల పెద్ద చెరువులు సైతం ఆక్రమణలకు గురికావడం అధికారుల వైఫల్యాన్ని తెలియజేస్తున్నది. కావలి పట్టణంలోని పెద్ద చెరువు మొత్తం విస్తీర్ణం 619 ఎకరాలు. దీనిలో 600 ఎకరాలు ఆక్రమణలకు గురైంది. పాపిరెడ్డి చెరువు 136 ఎకరాలలో 45 ఎకరాలు ఆక్రమించి వేశారు. ముసునూరు చెరువులో 20 ఎకరాలు ఆక్రమించి ఇళ్ల పట్టాలు పొందారు. 600 ఎకరాల తుమ్మలపెంట చెరువులో 120 ఎకరాలు ఆక్రమణ బారిన పడ్డాయి. క్రొత్తపల్లి చెరువు, రాజువారి చింతలపాళెం చెరువులో ఆక్రమించి ఇటుకబట్టీలు, జామాయిల్ సాగు చేస్తున్నారంటే ఎంతగా బరితెగించి ఆక్రమణదారులు ప్రవర్తిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బోగోలు, దగదర్తి, ఆత్మకూరు, మర్రిపాడు, దుత్తలూరు, వరికుంటపాడు, కలిగిరి తదితర ప్రాంతాలలో వందల ఎకరాలు చెరువుల్లో ఆక్రమించిన వైనం రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యాన్ని, వైఫల్యాన్ని, ఆయా శాఖల నిద్రవస్థకు అద్దం పడుతోంది.

### వందల ఎకరాలున్నా ఏమి లాభం?

# కోడూరు చెన్నకేశవాలయంలో చిమ్మచీకట్లు!

ఎంతో చారిత్రక ప్రసిద్ధి చెందిన కోడూరు చెన్నకేశవ ఆలయం నేడు దీపం పెట్టేవారు లేక, నైవేద్యం లేక రోజురోజుకు శిథిలమైపోతూ భక్తులకు దూరం అవుతున్నది. చోళరాజులు నిర్మించినట్లుగా చెప్పబడే ఈ దేవాలయానికి వందల ఎకరాల మాన్యం వుండేది. కాలక్రమేణా దేవుని మాన్యాన్ని పలువురు దిగమింగడంతో చివరకు చెన్నకేశవస్వామికి ధూప దీప నైవేద్యాలకు డబ్బులులేక పట్టించుకొనే నాధుడులేక చీకటి అలముకొన్నది. పురాతనమైన ఈ దేవాలయాన్ని బాగు చేయించేందుకు, జీర్ణోద్ధారణకు నోచుకోకపోవడంతో క్రమంగా భక్తుల రాక తగ్గి పాడుబడిపోతున్నది. కళకళలాడుతూ భక్తుల రద్దీతో వెలుగొందిన ఈ దేవాలయం నేడు ఈ దుస్థితికి రావడానికి కారణం దేవాదాయశాఖ అధికారుల నిర్లక్ష్యమేనని చెప్పక తప్పదు. గ్రామపెద్దలు పట్టించుకోక పోవడంతో ఎంతో చరిత్ర గల ఆలయం శిథిలావస్థకు చేరుకొన్నది.

### అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు

వెంకటాచలం మండలంలో అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు జోరందుకొన్నాయి. కృష్ణపట్నం పోర్టు ఏర్పడడం, గ్రావెల్‌కు గిరాకీ ఏర్పడడంతో వెంకటాచలంతోపాటు ముత్తుకూరు మండలంలోనూ ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. ప్రభుత్వ స్థలమా, ప్రైవేట్ స్థలమా అనే తేడా లేకుండా కన్పించిన చోటల్లా త్రవ్వేసి తరలిస్తుండడంతో ఎక్కడ చూసిన లోతైన గుంటలు ఏర్పడుతున్నాయని, వర్షాకాలంలో అయితే ఈ గుంటల్లో నీరు చేరి పలువురు ప్రమాదాలకు గురయ్యా

తొరవ 14వ పేజీలో



నెల్లూరులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.



నెల్లూరు డికెడబ్ల్యు కాలేజిలో మాక్ కౌంటింగ్ నిర్వహిస్తున్న అధికారులు.

# షార్‌కు చిన్నారుల సైకిల్ యాత్ర

శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనలో శాస్త్రవేత్తలుగా వున్న వారిని అభినందించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఇరువురు సోదరులు సైకిల్ యాత్ర చేపట్టారు. ఇస్రో చంద్రయాన్-1 ప్రయోగాన్ని దిగ్విజయంగా చేసినందుకు సంతోషపడిన రామ్‌విసీల్‌రెడ్డి, కౌషిక్

### హైదరాబాద్ బ్రదర్స్ సాహసం

రెడ్డిలు హైదరాబాద్ నుంచి ఏప్రిల్ 27 తేది సైకిల్‌యాత్రకు శ్రీకారం చుట్టారు. వారం రోజులపాటు జరిగిన ఈ సైకిల్ యాత్ర మే 3 తేది నాటికి శ్రీహరికోటకు చేరుకొంది. అంతరిక్ష పరిశోధనలో షార్ శాస్త్రవేత్తల గొప్పదనాన్ని చాటుతూ వారిని అభినందించేందుకు ఈ చిన్నారులు చేపట్టిన సైకిల్ యాత్రకు పలువురి నుంచి మంచి స్పందన లభించింది.

### వెంకటగిరి రోడ్లు అధ్వాన్నం

వెంకటగిరి నియోజక వర్గంలోని పలు గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ వుండే రోడ్లు అధ్వాన్నంగా తయారై వున్నాయి. గుంటల మిట్టలుగా వున్న ఈ రోడ్లపై ప్రయాణించాలంటేనే నరకం కనపడుతున్నది. వెంకటగిరి - పారవోలు రోడ్డు దారుణంగా వుండడం వలన ఆర్టీసి బస్సు రద్దయిందంటే ఎంతగా దెబ్బతిని వున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆటోలు, స్కూటర్లపై ప్రయా

తొరవ 14వ పేజీలో

# రైతులేలేని "సాగుకు సమాయత్తం!"

రైతులకు పంటల సాగులో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సాగుకు సమాయత్తం పేరుతో కార్యక్రమాన్ని రూపొందించింది. ఏప్రిల్ 27న ప్రారంభమైన కార్యక్రమం జిల్లాలోని 46 మండలాలలో జరగాల్సివున్నా అధికారుల వైఫల్యం, ఇతర అనుబంధ శాఖలతో సమన్వయం లేకపోవడంతో రైతుల్లో అవగాహన కల్గించేందుకు నిర్వహిస్తున్న సాగుకు సమాయత్తం రైతులు లేక వెలవెల పోతున్నది. ప్రభుత్వం ఆదేశించిందని మొక్కుబడిగా కార్యక్రమం నిర్వహించడం తప్ప ముందుగా ఆయా ప్రాంతాలలోని రైతాంగానికి తెలియజేయడం ఆదర్శ రైతుల తోడ్పాటుతో విజయవంతం చేయాలన్న తపన చిత్తశుద్ధి అధికారులలో కొరవడడంతో రైతుల కోసం చేపట్టిన కార్యక్రమం కాస్త అధికా

### వ్యవసాయశాఖ చేపట్టే కార్యక్రమాలిలా వుంటాయి

రుల కార్యక్రమంగా మారింది. పలు చోట్ల వ్యవసాయశాఖ ఇలాంటి కార్యక్రమం ఒకటి నిర్వహిస్తుందన్న సంగతి రైతులకు తెలియకపోవడం అధికారుల వైఫల్యాన్ని తెలియజేస్తున్నది.

### రికార్డు స్థాయిలో పొగాకు ధర

డిసిపల్లి పొగాకు విక్రయ కేంద్రంలో జరిగిన పొగాకు కొనుగోళ్లలో రికార్డు స్థాయిలో ధర పలికింది. మే 2వ తేది జరిగిన పొగాకు వేలంలో గత సంవత్సరం కంటే అధికంగా విక్రయాలు జరిగాయి. 112.60 కోట్ల రూపాయల పొగాకును కొనుగోలు చేశారు. గతంలో కంటే 2.60 కోట్ల రూపాయలు అధికం.

తొరవ 14వ పేజీలో

# ట్రాఫిక్ సిగ్నల్స్‌తో ఇక్కట్లు

### టైమింగ్ మార్చండి మహాప్రభో!



ట్రాఫిక్ సిగ్నల్స్ మూలంగా నగరంలో ఆగిపోయిన ట్రాఫిక్.

నెల్లూరు నగరంలోని కెవిఆర్ పెట్రోల్‌బంక్, విఆర్‌సి సెంటర్లలో కొత్తగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సిగ్నల్స్ ఏర్పాటులో ట్రాఫిక్ పోలీసుల అవగాహన రాహిత్యం కొట్టొచ్చినట్లు కనపడుతుంది. కెవిఆర్ పెట్రోల్ బంక్ వద్ద 160 సెకన్లు రెడ్‌సిగ్నల్ వెలుగుతుండడంతో వాహనాలు ఇటు బొల్లినేని హాస్పిటల్ అటు శాంతినగర్ కూడలి వరకు ఆగిపోతున్నాయి. ఈ ట్రాఫిక్ క్లియర్ చేయను నానాపాట్లు పడాల్సి వస్తుంది. విఆర్‌సి సెంటర్‌లో 120 సెకన్లు రెడ్‌లైట్ వెలుగుతుంది. ఉదయం తొమ్మిది పది గంటల మధ్య, సాయంత్రం ఆరు నుంచి ఎనిమిదిన్నర వరకు ట్రాఫిక్ సిగ్నల్స్ మూలంగా నగరంలో సరికొత్త ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ట్రాఫిక్‌లో రెడ్ సిగ్నల్ పడిన తర్వాత ఎడమవైపుకు వెళ్లే అవకాశముంటుంది కానీ ద్విచక్రవాహన చోదకులు వీటిని అర్థం చేసుకోలేకపోతుండడంతో వెనుక వెళ్లాల్సినవారు ఇబ్బందులు పడుతున్నారు. మండిపోయే ఎండల్లో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రవేశపెట్టి నెల్లూరు పోలీసులు మొత్తం మీద విమర్శల పాలయ్యారు. మాన్యువల్ ట్రాఫిక్ పోలీసింగ్ నగరంలో విఫలం కావడంతో సిగ్నల్ సిస్టమ్ పెట్టారు. అది ప్రజలకు గుదిబండలా తయారు కావడం విచారకరం.



# కార్పొరేషన్‌లో గాడితప్పిన పాలన!

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో అవినీతి మూడు పువ్వులు ముప్పై కాయలుగా వర్ధిల్లుతుంది. ఏ విభాగంలోనైనా లంచం ఇవ్వనిదే చిన్నపాటి పని జరగడం లేదు. అకౌంట్ సెక్షన్‌లో పర్సంటేజీలు నిత్యావసర వస్తువుల ధరలవలె పెరిగిపోతూనే వున్నాయి. ప్రణాళికశాఖలో మామూళ్లు వేల రూపాయల నుంచి లక్షల్లోకి ఎగబ్రాకాయి. ఆరోగ్య విభాగం జారీచేసే జనన, మరణ ధృవపత్రాల ధర వెయ్యి రూపాయలకు చేరుకొంది. రెవిన్యూశాఖ పూర్తిగా నాశనమయ్యింది. ఈ విభాగంలో పనిచేసే సిబ్బంది విధులు గాలికి వదిలేసి వారి సొంత పనుల్లో మునిగి తేలుతుంటారు. ఎవరైనా వెళ్లి పేరు మార్చమనిగానీ, ఎక్స్‌ట్రాక్ట్ గూర్చి అడిగితే మీ కాగితాలేవీ రాలేదంటారు. రెవిన్యూవిభాగంలో ప్రతి సీటు వద్ద ప్రజల దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా పేరుకపోయి వున్నాయి. కార్పొరేషన్‌లో సమస్యల పరిష్కారానికి సిటిజన్ ఛార్టర్ అమలులో వున్నట్లు పెద్దబోర్డు కనిపిస్తుంటుంది. సిబ్బంది సిటిజన్ ఛార్టును అనుసరించకపోతే

### లంచాల జమానా నడుస్తోంది

రోజుకు వంద రూపాయల చొప్పున జరిమానా విధించవచ్చు. కానీ కమీషనర్ ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి ఏం చెబితే ఆ పని చేయడం మినహా తాను ప్రజలు పన్నుగా కట్టే మొత్తం నుంచి జీతం తీసుకొంటున్నానన్న విషయం ఆయన ఎప్పుడో మరచిపోయారు. కార్పొరేషన్‌లోని ప్రతి విభాగం నుంచి నెలమామూళ్లు కచ్చితంగా అందుతుండడంతో అన్ని విషయాలు తనకు తెలిసినా తెలియనట్లే నటిస్తున్నాడు.

## యువతిపై ఆటోడ్రైవర్ అఘాయిత్యం!

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గొలగమూడిలో ఆటోడ్రైవర్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. దర్శనం కోసం వచ్చే భక్తులపై వారానికో అఘాయిత్యం జరుగుతున్నా పోలీసులు రాజీలతో సరిపెడుతున్నారు. దీన్ని అలుసుగా తీసుకొని ఈవారంలో దైవదర్శనానికి వచ్చిన ఓ ప్రేమజంటపై ఆటోడ్రైవర్

తొరవ 14వ పేజీలో



సీనియర్, జూనియర్ ఇంటర్‌లో జిల్లా టాపర్లు కృష్ణచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు లావణ్య, విష్ణువర్ధన్‌రెడ్డిలను అభినందిస్తున్న కలెక్టర్ రామ్‌గోపాల్.

# ఇంటర్ ఫలితాల్లో కృష్ణచైతన్య హవా!

నెల్లూరులోని కృష్ణచైతన్య విద్యా సంస్థల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్వితీయమైన ప్రతిభ చూపారు. జూనియర్ ఎం.పి.సిలో విష్ణువర్ధన్‌రెడ్డి 470 మార్కులకుగాను 463 మార్కులు

### అద్భుతాలు సృష్టించిన విద్యార్థులు

సాధించి జిల్లాలో ప్రథమ స్థానమేగాక మొత్తం రాయలసీమ, కోస్తా జిల్లాల పరిధిలోనూ ప్రథమస్థానాన్ని కైవసం చేసుకొన్నాడు. జూనియర్ ఎం.ఇ.సిలో ఇక్కడే చదివిన ఆకాంక్ష 470 మార్కులకు గాను 470 సాధించి సంచలనం సృష్టించింది. సీనియర్ ఎం.ఇ.లో లావణ్య వెయ్యి మార్కులకు గాను 983 మార్కులు సాధించింది. సీనియర్ బైపిసిలో తేజస్విని 979 మార్కులతో జిల్లాలో ప్రథమస్థానం సాధించింది. సీనియర్ ఎం.ఇ.సిలో వి.వి.నిరీహ 958 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ప్రథమస్థానం పొందిన విద్యార్థినీ, విద్యార్థులంతా టెస్ట్‌లో సాధారణ మార్కులు సాధించిన వారు కావడం విశేషంగా చెప్పుకోవచ్చు.

# పేరుకే పార్టీల అనుబంధ విభాగాలు!



రాజకీయపార్టీలకు అనుబంధంగా వుండే యువజన, విద్యార్థి, మహిళా, రైతు, కార్మిక, ఎస్సీ, మైనార్టీ విభాగాలు పార్టీలకు ఆక్సిజన్‌లా పని చేసేవి. కానీ మొన్న జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీతోపాటు మహాకూటమిలో భాగస్వాములైన పక్షాలకు ఇవి అజాగళ స్తనాలయ్యాయి. అధికారపార్టీలోని మంత్రులు, ఎమ్మెల్యేలు బలవంతులుగా తయారుకావడంతో పార్టీ అనుబంధ విభాగాలైన యువజన కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ, మహిళా కాంగ్రెస్‌లకు పనిలేకుండా పోయింది. జిల్లాలోని పది నియోజకవర్గాల్లో పోటీచేసిన ఏ ఎమ్మెల్యే కూడా పార్టీ అనుబంధ విభాగాలను ప్రచారానికి తరలించలేదు. ఆయా మండలాలు, గ్రామాలు, వార్డుల్లోని నాయకులపైనే ఆధారపడిపోయారు.

### ఎన్నికల్లో పట్టించుకొన్న వారు లేరు

తెలుగుదేశం పార్టీలోని తెలుగు విద్యార్థి, తెలుగుయువత, తెలుగుమహిళ, తెలుగు రైతు విభాగాలు నామమాత్రమయ్యాయి. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు బీద రవిచంద్ర అయితే ఆయన అన్న పోటీచేసిన కావలి నియోజకవర్గానికే పరిమితమైపోయారు. సిపిఎం పార్టీలోనూ అనుబంధవిభాగాలైన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, మహిళా సంఘం, సిఐటియు కూడా అంతంత మాత్రంగా ప్రచారంలో పాల్గొన్నాయి. బిజెపిలోనూ అదే పరిస్థితి కనిపించింది. మద్యం, డబ్బు ఎన్నికల్లో కీలకమై పోవడంతో అనుబంధ విభాగాలు నామ్‌కేవాస్తే అయ్యాయని చెప్పొచ్చు. తాజ్‌మహల్ నిర్మాణం కోసం రాళ్లెత్తిన కూలీలను అందరూ మర్చినట్లు రాజకీయ అనుబంధ విభాగాలు తయారవడం ప్రత్యేకంగా చెప్పుకోక తప్పదు.

# ఆస్తుల విలువ తక్కువ చూపిన వివేకా!

4వ పేజీ కొరవ

| అభ్యర్థి | ఇళ్లు / స్థలాలు భవనాలు | నగలు | పొలాలు | నగదు | కార్లు | షేర్లు / డిపాజిట్లు బాండ్లు / పాలసీలు | అప్పులు |
|---|---|---|---|---|---|---|---|
| | భార్యపేరిట<br>సరూర్ నగర్ దగ్గర<br>52,20,000; ఘట్ కేసర్<br>దగ్గర 33,40,800<br>విలువ చేసే స్థలాలున్నాయి<br>కుమారుడి పేరిట 21లక్షల 60వేలు<br>ఘట్ కేసర్ విలువ చేసే స్థలాలున్నాయి.<br>అమ్మాయి పేరిట 16 లక్షల 80వేలు<br>30లక్షలు నెల్లూరు కొండాయపాళెం<br>5,86,700 విలువ చేసే భూములున్నాయి.<br>ఘట్ కేసర్ దగ్గర 28లక్షల 99 వేలు<br>84లక్షల 70 వేలు, 24లక్షల 80 వేలు<br>15 లక్షలు, నెల్లూరు బిట్ 1లో 77 లక్షల 44 వేలు 13 లక్షలు, 11 లక్షల<br>80వేలు, కొత్తూరులో లక్షా 60వేలు విలువ చేసే ఆస్తులు శీనయ్యకు వున్నాయి.<br>హైదరాబాద్ మల్లాపూర్‌లో 9లక్షలు ఘట్ కేసర్ 28 లక్షల 83వేలు నాచారం దగ్గర<br>22లక్షల 50 వేలు; కాప్రా మునిసిపాలిటిలో కోటి 46 లక్షల 34 వేలు విలువ చేసే ఆస్తులున్నాయి.<br>భవనాలు: నెల్లూరు నగరంలో 23 లక్షల 25వేలు<br>నార్తురాజుపాళెంలో 10లక్షల 32,200 రామ్మూర్తినగర్‌లో 61,84,000 విలువ చేసే ఇల్లు నెల్లూరు టౌన్ 19లక్షల 15వేలు విలువ చేసే ఇల్లు వున్నాయి.<br>భార్యపేరిట : వార్డు నెం.23లో 23 లక్షల 25వేలు, హైదరాబాద్ నాచారంలో 23,027,500 నార్త్‌రాజుపాళెంలో ఫంక్షన్ హాల్ 85లక్షలు, నార్త్‌రాజుపాళెంలో<br>స్వాగత్ థియేటర్ 41,020,800 కుమార్తె, కొడుకు పేరిట నాచారంలో 13లక్షల 30 వేల విలువ చేసే రెండు ఇళ్లున్నాయి. | పేరుతో...<br>200 గ్రాములు<br>3లక్షలు కుమార్తె పేరున<br>వున్నాయి | బండేపల్లి గ్రామంలో<br>12,76,500 విలువ చేసే భూమి<br>కొమ్మలపూడిలో 2,07,000 విలువ చేసే<br>భూమి ముద్దుమూడిలో 15,75,000 చేసే భూమి<br>వున్నాయి. కుమారుని పేరుతో బండేపల్లి దగ్గయ<br>18,30,000 చేసే 30వేలు<br>18,03,000 88,50,000 చేసే<br>భూములున్నాయి. బండేపల్లి దగ్గర<br>లక్ష 45 వేలు ఘట్ కేసర్ దగ్గర 9,92,500<br>బండేపల్లి దగ్గర 10,70,000 చేసే భూములున్నాయి. | | | భార్యపేరుతో<br>లక్ష్మీవిలాస్‌లో<br>రూ 675; హెచ్‌డిఎఫ్‌సిలో<br>కుమారుడి పేరుతో<br>హెచ్‌డిఎఫ్‌సి 35,635 రూపాయలు వుంధి.<br>షేర్లు : ఫెడరల్ బ్యాంక్ శ్రీనయ్య పేరిట 13,090<br>లక్ష్మీ విలాస్ బ్యాంక్‌లో 24,800 లాక్ హౌసింగ్<br>14,090 నాగార్జున ఫర్టిలైజర్‌లో 7,500 రైన్<br>కమోపిటిన్‌లో 28,800, సూర్యజ్యోతిలో 1800<br>టెట్రాస్ వారీ 14000 వున్నాయి.<br>ఫ్రైడ్ హోమ్ ఫ్రై లిమిటెడ్‌లో లక్షా 40 వేలు; శ్రీనిధి<br>హోమ్‌లో 40వేలు, శ్రీనిధి, జాయ్‌అండ్ రిసార్ట్‌లో<br>లక్ష భార్యపేరిట పై మూడుసంస్థలలో పైన పేర్కొన్న<br>మొత్తం వున్నాయి. కొడుకు కుమార్తె పేరిట<br>శ్రీనిధిజాయ్ జాయ్ అండ్ రిసార్ట్‌లో<br>లక్ష రూపాయలు పెట్టుబడులున్నాయి. | 4,14,782 |
| నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి | భార్యపేరిట<br>హయాత్‌నగర్<br>(రంగారెడ్డి జిల్లా)<br>514 చదరపు అడుగుల<br>స్థలం 35లక్షలు చేస్తుంది.<br>శ్రీ పెరంబుదూరు<br>(చెన్నై) (7,68,000) చేసే<br>ఇంటి స్థలం వుంది.<br>బంజారాహిల్స్‌లో కోటి 30<br>లక్షలు చేసే ఇల్లు వుంది.<br>నెల్లూరు దర్గామిట్ట సుజాతమ్మ<br>కాలనీలో కోటి 25లక్షలు విలువ చేసే ఇల్లు వుంది. | 25 సవర్లు<br>(2లక్షల 50వేలు)<br>స్వయంగా<br>175 సవర్లు<br>భార్యపేరిట<br>17 లక్షల 50 వేలు<br>వున్నాయి. | కోటలో<br>లక్షా 61వేలు చేసే పొలం<br>భార్యపేరిట<br>నెలబల్లిలో 2 ఎకరాలు<br>20లక్షలు చేసే<br>భూమి వుంది.<br>తురిమెర్లలో 50 లక్షలు<br>చేసే 42 ఎకరాలు భూమి<br>ఉంది. కొడుకు పేరిట తురిమెర్లలో<br>42 లక్షలు చేసే 37 ఎకరాల భూమి వుంది. | 4,25,000<br>తన పేరిట<br>2,75,000 భార్యపేరిట<br>కుమారుడి పేరిట<br>10వేలు వున్నాయి | 10లక్షలు చేసే ఇన్నోవా<br>6లక్షలు చేసే<br>మహేంద్ర క్యాంపర్<br>వున్నాయి. | | నెల్లూరు వేదాయపాళెం<br>ఎస్‌బిఐలో 49,61 వేల<br>102 రూపాయలు<br>మరో 10లక్షలు<br>ఇంకో 30లక్షలు<br>81/2లక్షల మేర విలువ<br>చేసే వాహనాల రుణం<br>భార్యపేరిట<br>10 లక్షల అప్పు వుంది. |
| తుపాకుల మునెమ్మ | పంబలిలో రెండు లక్షల రూపాయలు విలువ చేసేఇల్లుంది | | | ఒక లక్ష నగదు వుంది. | | | |
| **నెల్లూరు రూరల్ నియోజకవర్గం** | | | | | | | |
| ఆనం వివేకానందరెడ్డి | నెల్లూరు బిట్-2లో<br>33 అంకణాల ప్లాటు<br>లక్ష రూపాయలు<br>కాపువీధిలో 100అంకణాల<br>ఇల్లు 20లక్షలు<br>నెల్లూరు బిట్-1లో<br>45.375 అంకణాల విలువ 10లక్షలు. కొండాయపాళెంలో 59.9 అంకణాల స్థలం విలువ 10లక్షలు | 100 గ్రాములు<br>లక్షా20వేలు స్వయంగా<br>320 గ్రాములు<br>(4లక్షలు-భార్యపేరిట) | చింతారెడ్డిపాళెంలో<br>ఎ.23.23సెంట్లు<br>విలువ 30లక్షలు | 10వేలు (భార్యపేరిట) | స్కార్పియో - 8లక్షలు<br>జిప్సీ - 30వేలు<br>బొలిరో 2లక్షల 50వేలు<br>హోండా సిఆర్‌వి<br>20లక్షల 20వేలు | | ఆంధ్రాబ్యాంక్ విఆర్‌సి<br>కౌంటర్‌లో వెహికల్ లోన్<br>రూ.8,91,696<br>బ్యాంక్ ఆఫ్ బరోడా<br>నెల్లూరులో వెహికల్ లోన్<br>రూ. 6,52,114 |
| ఆనం వెంకటరమణారెడ్డి | | వెయ్యి గ్రాములు<br>విలువ 15లక్షలు | చింతారెడ్డిపాళెం<br>4.91ఎకరాలు విలువ<br>5 కోట్ల 80 లక్షలు<br>నెల్లూరురూరల్ మండలం<br>సౌత్‌రాజుపాళెంలో 3.58<br>ఎకరాలు 4 కోట్లు. రంగారెడ్డి జిల్లాలో<br>4 ఎకరాలు 4 కోట్లు<br>హుబ్లీ (బెంగుళూరు) భూమి - 25లక్షలు<br>తిమ్మాపురం (రంగారెడ్డిజిల్లా) 4 ఎకరాలు - 4 కోట్ల 25లక్షలు | 5 లక్షలు చేతిలో నగదు<br>2లక్షలు భార్య చేతిలో<br>నగదు 10వేలు కుమార్తెల<br>చేతిలో నగదు | టాటా ఇండికా<br>4లక్షలు<br>టవేరా - 5 లక్షలు<br>మారుతిSX4-9లక్షలు<br>టయోటా ఇన్నోవా<br>13లక్షలు | 10వేలు హైదరాబాద్<br>యాక్సిస్ బ్యాంకులో<br>తన పేరిట<br>భార్య పేరిట సిండికేట్<br>బ్యాంకు హైదరాబాద్<br>జూబ్లీహిల్స్ బ్రాంచ్‌లో<br>3,65,406. యాక్సిస్<br>బ్యాంక్‌లో 3,84,034<br>సిఎల్ ఇంజనీరింగ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ<br>హైదరాబాద్‌లో కోటి 45లక్షలు తన పేరిట<br>69లక్షల 50వేలు భార్యపేరిట షేర్లు వున్నాయి. | హెచ్‌ఎస్‌బిసి 90వేలు<br>ఐసిఐసిఐ 25వేలు<br>ఎస్‌బిఐ 20వేలు<br>హెచ్‌డిఎఫ్‌సి 30వేలు<br>అమెరికన్ ఎక్స్‌ప్రెస్<br>25వేలు<br>క్రెడిట్ కార్డులు |
| టి.పి.భానురాజు | ఎన్టీఆర్ నగర్‌లో<br>18 అంకణాల ఇల్లు -<br>10 లక్షలు (విలువ)<br>కనుపర్తిపాడులో 33 అంకణాల ప్లాటు 2లక్షలు, బాపట్లలో 2లక్షల విలువ చేసే స్థలం (తనపేరిట)<br>కనుపర్తిపాడులో 33 అంకణాల స్థలం విలువ 2.50లక్షలు; కొండాయపాళెం గ్రామంలో 33 అంకణాల స్థలం 1.10వేలు<br>కాకుటూరులో 33 అంకణాల స్థలం 2లక్షల 20వేలు; వదారుపల్లిలోని 33 1/2 అంకణాల స్థలం 3లక్షలు<br>కొండాయపాళెం 27 1/2 అంకణాలు 2లక్షల 2వేలు; బిట్-2 157 అంకణాలు 10లక్షలు; కాకుటూరులో 33 అంకణాల స్థలం విలువ 2లక్షలా 20వేలు<br>ముత్తుకూరులో 33 అంకణాల స్థలం విలువ లక్షా 40వేలు; వదారుపల్లిలో 33 అంకణాల స్థలం 2లక్షలా 50వేలు (భార్య పేరిట వున్నాయి) | భార్య పేరిట<br>40 గ్రాముల బంగారం | | ఎస్‌బిఐ కోవూరులో కోవూరులో భార్య పేరిట 98వేలు<br>ప్రగతి గ్రామీణ బ్యాంక్ నెల్లూరులో 30,745 తన పేరిట నగదు వుంది. | | | ఆంధ్రాబ్యాంక్ నెల్లూరు<br>1,85,000 అప్పు<br>ఆంధ్రాబ్యాంక్<br>బాలాజీనగర్ శాఖ<br>అప్పు 75,000 |

Registered : RN 1156 / 57
J/Nellore/008/09-11


### భానుశ్రీ పట్టాభిషేకంతో నెల్లూరు నగరం పునీతమైంది

# మనసు మెచ్చిన మహిళే మహారాణి!

కొత్త మేయర్‌గా నందిమండలం భానుశ్రీ ప్రమాణస్వీకారం చేసింది. 4వ తేది మధ్యాహ్నం అట్టహాసంగా, అత్యంత ఆర్భాటంగా జరిగిన ఈ కార్యక్రమంతో నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మనసు చల్లబడింది. మూడున్నరేళ్లుగా ఈ మధురక్షణం కోసం చకోరపక్షి వలె ఎదురుచూస్తుండినాడాయన. భానుశ్రీని మేయర్ కుర్చీలో చూసి మురిసిపోవాలన్న కోరిక ఇన్నాళ్లకు తీరడంతో ఆ ఆనందం మొత్తాన్ని ఈ కార్యక్రమంలో రంగరించాడు వివేకా. ఎసి సెంటర్‌లో మూడు లక్షల రూపాయల టపాసులు, ఆకాశ చువ్వలు, బెట్లు పేల్చి ఆకాశం దద్దరిల్లేటట్లు చేశాడు. కొత్త మేయర్‌గా నందిమండలం భానుశ్రీ ఎసి సుబ్బారెడ్డి విగ్రహానికి పూలమాల వేయను చెక్కలతో మెట్లు కట్టించి, వాటిమీద మూడం గుళాల ఒత్తున పూలతో తీవాచీ పరిపించాడు. ఆ మెట్లు ఎక్కేటప్పుడు ఆమె కాళ్లు కందిపోకుండా ఈ జాగ్రత్త. ఎసి సెంటర్ నుంచి కార్పొరేషన్ ఆఫీస్ వరకు భానుశ్రీ మీద కురిసిన పుష్పవర్షానికి ఎన్ని లారీల పూలు కొనితెచ్చారో లెక్కే లేదు. ఆ రోడ్ మొత్తం, రోడ్ కనపడకుండా పూలతో నిండిపోయింది. కార్పొరేషన్ ఆఫీస్ లోపల అధికారులందరూ ఆమెకు పట్టమహిషి స్థాయిలో స్వాగతం చెప్పారు. ఒక్కరు తప్పిపోయినా తాట తీస్తానని హెచ్చరించాడట. దానితో సిబ్బంది మొత్తం సెల్యూట్‌లు చేస్తూ నిలబడ్డారు. అయితే ఆమె చేత ప్రమాణ స్వీకారం చేయించవలసిన జిల్లా కలెక్టర్ రాంగోపాల్ మాత్రం ఈ పుణ్యం కట్టుకొంటే జనం ఎట్లా వ్యాఖ్యానిస్తారోనని భయపడి, ముఖం తప్పించి వేశారు. ఎమ్మెల్యే పాదాలు కడిగి ఆ నీళ్ల నెత్తిన చల్లుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావించే కమీషనర్ ఆంజనేయులు మాత్రం, ఏమి నా భాగ్యం అన్నంత ఆనందంతో, ప్రమాణ పత్రం చదివించాడు.


ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరే ముందు భానుశ్రీకి కాంగ్రెస్ కండువా కప్పుతున్న వివేకానందరెడ్డి.


మేయర్ హోదాలో కుర్చీలో కూర్చున్నాక భానుశ్రీ

అయితే కాంగ్రెస్ కార్పొరేటర్లు మాత్రం వివేకా మనసులో ముల్లు గుచ్చుకొనేట్లు ప్రవర్తించారు. భానుశ్రీతో వూరేగింపులో అడుగుకలిపి నడిచే జనంతోపాటు తమ ఇళ్లలోని ఆడవాళ్లే ముఖాన ఉమ్మేస్తారని భయపడిన కార్పొరేటర్లు, వివేకా ఎంత ప్రాధేయపడినా ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. చాట్ల నరసింహారావు, నందాని బాష, తాటి వెంకటేశ్వర్లు, మదన్ మోహన్ రెడ్డి, యాలమూరి ఉషారాణి, అనిల్‌కుమార్ యాదవ్, రూప్‌కుమార్ యాదవ్ తదితర కార్పొరేటర్లంతా కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ముప్పైయేళ్లుగా తన కష్టనష్టాలలో తనను వెన్నంటి నడిచిన సీనియర్ కార్పొరేటర్లందరూ ఒక్కసారిగా జెండా ఎత్తేసినా సరే, వివేకాలో జ్ఞానోదయం కలగలేదు. భానుశ్రీ ఒక్కటి వుంటే చాలు, వెయ్యిమంది కార్పొరేటర్ల ఎత్తు అన్నట్లు ఆమె కోసం అందరినీ వదులుకోవడానికి సిద్ధపడ్డారాయన. ఈ సీనియర్ కార్పొరేటర్లు అడిగింది మేయర్ ప్రమాణస్వీకారానికి

తరువ 14వ పేజీలో

# దీపముండగానే ఇల్లు చక్కదిద్దే యత్నం?

## కౌంటింగ్ లోపల వేదాయపాళెం ఆశ్రమ స్థలం కబ్జా జరిగిపోయేటట్లుంది!

నెల్లూరు దక్షిణ శివార్లలోని వేదాయపాళెం దగ్గర ముప్పయ్యేళ్ల నుంచి వివాదంలో వున్న ఐదెకరాల విస్తీర్ణం గల బాలయోగీశ్వర ఆశ్రమం స్థలాన్ని గుటకాయ స్వాహా చేసే ప్రయత్నం మరొకసారి తాజాగా మొదలయ్యింది. కొత్త మేయర్ భానుశ్రీ, ఆనం సోదరులలో ఐదోవాడినని తనను తాను పరిచయం చేసుకొనే కాంగ్రెస్ కార్పొరేటర్ సన్నపురెడ్డి పెంచలరెడ్డి కలిసి విలువైన ఈ స్థలాన్ని స్వాహా చేయడానికి గత నాలుగున్నరేళ్లుగా ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఎప్పటికప్పుడు అధికారులు వాటిని అడ్డుకొంటూనే వున్నారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అండా, దండలతోనే వారీ దుర్మార్గానికి పాల్పడుతున్నారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ ఎన్నికలలో ఆయన మళ్లీ గెలుస్తాడా లేదా అన్న సందేహం వారిద్దరిలో కూడా వుంది. ఆయన ఓడిపోతే ఈ స్థలం తమకు శాశ్వతంగా కాకుండా పోతుందన్న భయంతో కౌంటింగ్ కంటే ముందు దాన్ని కబ్జా చేయడానికి పెద్ద ఎత్తున ప్రయత్నం మొదలుపెట్టారు. ఐదెకరాల స్థలాన్ని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెట్టేశారు. కానీ వారిని నమ్మించడానికి ప్రహరీ నిర్మాణం చేపట్టారు. లోపల కూడా రాత్రికి రాత్రి కొన్ని కట్టడాలు మొదలుపెట్టారు.


నెల్లూరు వేదాయపాళెంలోని ఆశ్రమం.

ఈ దుర్మార్గంపై స్థానికులు వెంటనే ఆందోళనకు దిగారు. పోలీసుకు ఫిర్యాదు చేశారు. నెల్లూరు రూరల్ ప్రజారాజ్యం అభ్యర్థి ఆనం వెంకటరమణారెడ్డి జోక్యం చేసుకొని కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చాడు. ఇందరు ఇన్ని రకాలుగా గోల చేసినా, పెంచలరెడ్డి బృందం ఏ మాత్రం లెక్కచేయలేదు. తమ పని తాము చేసుకపోతూనే వున్నారు. బెంగుళూరులో సేద దీరుతున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి అధికారులందరికీ ఫోన్‌లో హెచ్చరికలు చేస్తున్నాడు. తమ వారి జోలికి వెళ్లకూడదన్నది ఆయన హుకుం.

ఈ స్థలం మీద ముప్పైఏళ్లుగా వివాదాలు నడుస్తున్నాయి. రమణాజీ అనే స్వామి, భాలయోగి ఆశ్రమ నిర్మాణం కోసం 1976లో అప్పటి డిఆర్వో హెచ్‌కె.బాబును మచ్చిక చేసుకొని ఐదెకరాలకు పట్టా తెచ్చుకొన్నాడు. అయితే ఆ స్థలాన్ని అంతకు క్రితమే తమకు పట్టాలు ఇచ్చి వున్నారని కొంతమంది స్థానికులు కోర్టుకు వెళ్లారు. అప్పటి నుంచి దీనిపై ఎన్ని కోర్టు కేసులు వచ్చాయో, ఎన్ని తీర్పులు, ఎన్ని వివాదాలు చెలరేగాయో లెక్కించలేము. ఒకదశలో ల్యాండ్ రెవిన్యూ కమిషనర్ రమణాజీకి ఇచ్చిన పట్టాను రద్దు చేశారు. ఈ న్యాయ వివాదాలు ఇట్లా నడుస్తున్నప్పుడే రమణాజీ మరణించాడు. ఆ తర్వాత ఈ స్థలంపై సన్నపురెడ్డి పెంచలరెడ్డి కన్ను పడింది. ఆయన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులను కూడ గట్టుకొని, రమణాజీ భార్యను లొంగ దీసుకొని, ఆశ్రమ ట్రస్టు సభ్యులుగా రమణాజీ పెట్టిన వారిని తొలగించి, తన వారిని అందులో చేర్చి, మొత్తం స్థలాన్ని ప్లాట్లుగా విభజించి అమ్మకానికి పెట్టాడు. విలువైన స్థలం కావడంతో కొందరు అమాయకులు పోటీలుపడి వాటిని కొనుగోలు చేశారు. దీనిపై స్థానికంగా పెద్ద అలజడి రేగింది. 'జమీన్‌రైతు' పత్రిక మొత్తం భూకబ్జా దుర్మార్గాన్ని విపులీకరించింది. దానితో అధికారులు చొరవ చూపి, ఆ అమ్మకాలు నిరోధించారు.


మళ్లీ నిర్మాణపనులు ప్రారంభమైన దృశ్యం.

కొంతకాలం తర్వాత భానుశ్రీ రంగప్రవేశం చేసింది. ఆమెకు సగం భాగం ఇచ్చి, ఆమె ద్వారా ఎమ్మెల్యే వివేకానందరెడ్డి మీద ఒత్తిడి తెచ్చి, అధికారులను బెదరగొట్టి, మరొకసారి అమ్మ

తరువ 14వ పేజీలో

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.